
# మీరు సైతం...


ఇవ్వొచ్చు ప్రగతికి ఊతం




విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ యుద్ధ ప్రాతిపదికపై ఆచరిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను క్లుప్తంగా పొందుపరచిన ఈ చిన్న పుస్తకం రేపటి పౌరులను ఉద్దేశించి, వారిలో అవగాహన నాటడానికి చేసిన ప్రయత్నం


## విజయవాడ నగరపాలక సంస్థ ప్రచురణ

మునిసిపల్ కార్పొరేషన్ విజయవాడ





గడ్డి పోచే కదా అని తీసిపారేస్తాం. అటువంటి గడ్డి పోచలను కలిపి తయారు చేసిన తాడు ఏనుగును కూడా కదలనివ్వదు. సంఘటిత శక్తికి లేవు ఎల్లలు. దానివలన సత్ఫలితాలు కోకొల్లలు.







దుర్గమ్మ కొలువుగా... వాణిజ్య కేంద్రంగా... అత్యంత కీలకమైన రైల్వే కూడలిగా విజయవాడకు దేశంలోనే ఓ ప్రత్యేక స్థానం ఉంది. అయినా మేలిమి బంగారానికి పరిమళాన్ని అతికించే మహాయజ్ఞానికి పూనుకొంది. వి.ఎమ్.సి. ఈ మహాయజ్ఞం ఇప్పుడిప్పుడే సత్ఫలితాలనిస్తోంది. ఇది ఆగకూడదు. ఆరకూడదు. అందుకు తమవంతు సమిధను ప్రతి పౌరుడు అందిస్తే ఈ నిత్యాగ్నిహోత్రం ప్రజల జీవితాలలో వెలుగునింపుతుంది. సందేహంలేదు.




రోడ్ల మీద చెత్త కనబడదు.
కనబడేదల్లా తళ తళలే...




పరిశుభ్రత ధ్యేయంగా పచ్చదనం గమ్యంగా విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చేపట్టిన చారిత్రాత్మక చర్యలు ఇప్పుడిప్పుడే ఫలితాలను ఇస్తున్నాయి. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలను కలుషిత విముక్తి చేసి తనకు తానే సాటి అనిపించుకొంది విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్.






త్వరగా... అతి త్వరగా విజయవాడ నగరం సర్వతోముఖాభివృద్ధి దిశగా పయనించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్న కార్పొరేషన్ శ్రమకు ఫలితంగా ఇలాంటి మనోహరమైన దృశ్యాలు కోకొల్లలుగా లభిస్తాయి.


చెత్తా చెదారాన్ని ఇంటికొచ్చి
మరీ తీసుకెళ్తున్నారు.
... ఏ గొడవా లేదు.
VMC
జన బాహుళ్యాన్ని పరిపాలనలో
భాగస్వాములుగా చేసి అనూహ్యమైన
ఫలితాలను సాధించింది వి.ఎమ్.సి.



"అదేమిటి... ఉన్నట్టుండి వీడికి సడన్‌గా దుఃఖం వచ్చేసిందేమిటి అనుకుంటున్నారా అంకుల్..."
ఒక్కసారి అటు చూడండి
చిత్త శుద్ధితో చేసిన పనులు సత్వరం చాలా మట్టుకు విజయవంతం అవడం ఖాయం. కొన్ని మొరాయిస్తాయి. అయినా విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఆశా దృక్పథంతో పట్టుదలతో పంచేస్తునే ఉంది.
ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన...


ఇంకొక్కటి తినండి అసలే చీపురుపుల్లలా ఉన్నారు.
ఆండాళ్ళు ఆంటీ ఆంజనేయులు అంకుల్ ప్లాస్టిక్ కవర్లు నింపేసార్రా దేవుడా...
ప్లాస్టిక్ బ్యాగ్‌ల వాడకం అటు పర్యావరణానికి ఇటు ప్రజలకు అంతులేని హాని కలిగిస్తాయి.




ప్రమాదకరమైన వస్తువులు
తగిన లైసెన్స్ లేకుండా
విక్రయించడం నేరం





ప్రజలు, పిల్లల్లో ఇంటా - బయటా
భద్రత పట్ల అవగాహన.




విద్యుత్తు సహజవనరు కాకపోయినా దాని ముడి పదార్థం నీరు. వనరుల లభ్యత ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్నాయి. జాగ్రత్తగా వ్యవహరించడం పొదుపు చెయ్యడం బాధ్యతగల పౌరుల విధి.




బలే బలే !
కామేశం బాబాయిగారు,
అనంతం ఇటే వస్తున్నారే.
చుట్టూ పచ్చదనంతో విజయవాడను
పచ్చటి చీర కట్టుకున్న చక్కటి చుక్కలా
చేసిన ఘనత విజయవాడ మునిసిపల్
కార్పొరేషన్‌దే.


ఆబాల గోపాలాన్ని పాలనా యంత్రాంగం పట్ల బాధ్యత, తమ విధులు నిర్వర్తించడం లాంటి కీలక అంశాల ఆచరణ, సద్వర్తన మొదలైన విషయాలలో చైతన్యవంతులను చెయ్యడానికి ఆహోరాత్రులు కృషిచేస్తోంది.
మీరిద్దరూ ఆడుకోండి నేను ఇంటిపన్ను కట్టడానికి వెళ్తాను.



సహజ వనరుల పొదుపు చెయ్యడంలో ప్రతిభ చూపిస్తేనే ప్రగతి సాధ్యం అవుతుందని ప్రజలకు అర్థం అయేలా అవగాహన కార్యక్రమాలను విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తోంది.

మొలకలుగా ఉన్నప్పుడే మొక్కల్ని నాటడంలోని ప్రాముఖ్యత లాంటి ఎన్నో అంశాలపై వి.ఎమ్.సి. తన దృష్టిని కేంద్రీకరించింది.



# మీరు కూడా...

బాబాయ్‌గారి లాగే పన్నులు కట్టెయ్యండి
విజయవాడని అందాల నగరంగా
తీర్చి దిద్దడానికి ఒక చెయ్యివెయ్యండి.
ఒక సమిధను ఈ మహా యజ్ఞానికి ధారపొయ్యండి

## మునిసిపల్ కార్పొరేషన్ విజయవాడ

Ph: 0866-2422400, 2421058, Fax: 0866 - 2423022